విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

1 నుంచి వైఎస్ఆర్ పెన్షన్‌కానుక పెంపు అవగాహన

- జిల్లాలో 2,33,726 మందికి పెన్షన్ పెంపు
- జనవరి నుంచి మరో 9,326 మందికి కొత్త పెన్షన్లు అందజేత
- జిల్లాలో అన్ని రకాల పెన్షన్ల మొత్తం 2,87,845 మందికి రూ. 85.94 కోట్లు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో 2,33,726 మందికి సంబం ధించి 2024 జనవరి నుంచి పెన్షన్ రూ. 2,750 నుంచి రూ.3 వేలకు పెంపుదల చేయడమే కాకుండా మరో 9 వేల 326 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, జనవరి 1 నుంచి నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, విజయవాడలో జనవరి 19వ తేదీన డా. బిఆర్. అంభేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి జగన్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని విసి హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి, చింతలపూడి శాసన సభ్యులు ఉన్నమట్ల ఎలీజా, డిఆర్‌డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి 8వతేదీ వరకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 23వ తేదీన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ చేయూత, ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు నిర్వహించబడతా యన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఏలూరు జిల్లాలో 2,33,726 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, చర్మకార్మికులు, ఒంటరి మహిళలకు జనవరి 1వ తేదీ నుంచి రూ. 2,750నుంచి రూ.3 వేలకు ప్రభుత్వం పెంపుదల చేసిందన్నారు.

పెన్షన్ల పెంపు పేదలకు వరం

విశాలాంధ్ర - భీమవరం : నూతన సంవత్సరం జనవరి 1, 2024 నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక కింద సామాజిక పెన్షన్లను రూ. 2750 నుంచి 3000 రూపాయలకు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నిరుపేదలకు గొప్పవరం అని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైయస్సార్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా తదితర పథకాల అమలులో సన్నద్ధతపై ముఖ్యమంత్రి జగన్ వర్చువల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-నూజివీడు : అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నేటితరం నేతలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. మండలంలోని వెంకటాద్రి పురం గ్రామంలో గురువారం చలసాని గోపాలకృష్ణమూర్తి 18వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కాపా శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరి రాజాబాబు తదితరులు మాట్లాడారు. గోపాలకృష్ణమూర్తి తన రాజకీయ జీవితంలో ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. గోపాలకృష్ణమూర్తి రాజకీయ విభేదాలు ఎన్ని వున్నా గ్రామ సమస్యల పరిష్కారంలో అన్ని రాజకీయపక్షాలతో కలిసి ప్రయాణించే వారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం చేపట్టిన పనిని పూర్తి చేయడం కోసం ఎంత దూరమైనా వెళ్ళేవారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు జగ్గవరపు వెంకటరెడ్డి, అన్నవరం యంపిటిసి దువ్వూరి వెంకయ్య, మాజీ సర్పంచ్ వీరమాచనేని సత్యనారాయణ, మిట్టగూడెం సర్పంచ్ కొనకాల నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో హోం మంత్రి

విశాలాంధ్ర - లింగపాలెం : రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత గురువారం లింగపాలెం మండలంలో పర్య టించి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. లింగపాలెం జూబ్లీనగర్‌లో జరిగిన హోం మంత్రి స్నేహితురాలు బాల యోగి, సెలీనా దంపతుల కుమార్తె ఫాతిమా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వ దించారు. కార్యక్రమంలో గురువులు బాల, ఆనంద్, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం హోం మంత్రి వైసీపీ నాయకులు, కార్యకర్తలను మర్యాదపూర్వకంగా పలకరించారు.

పబ్లిక్ నోటీసు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: AT KAIKALUR
O.S.No.04/2022

Between:
Gompa Venkata Anuradha - Plaintiff.
AND
Nagudu Jaya Lakshmi - Defendant
To,
Nagudu Jaya Lakshmi,
W/o. Satyanarayana, R/o. Sivarao Peta, Bhimavaram-2, Bhimaravaram Mandal, West Godavari District.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై పర్మినెంటు ఇంజెంక్షన్ ఉత్తర్వులు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి కోర్టునుండి ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం. 06/2022రులో నోటీసులు పంపిననూ ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం. 06/2022 రులో నోటీసులు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు **ది.02-02-2024వ తేదీన ఉదయం 10:30 గం॥లకు** పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారాగానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 02-02-2024.

జి.యు. శంకర్, పి. పవన్‌కాంత్,
వాది తరపు న్యాయవాది, అడ్వకేట్లు,
కైకలూరు, ఫోన్ నెం. 9490339161.

ప్రకటన

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: AT KAIKALUR
O.S.No.155/2023

Between:
Polagani Rangamma - Plaintiff
AND
1.Chebrolu Anjamma.
2.Padamata Tataiah.
3.Padamata Ramana.
4.Padamata Srinivasa Rao
5.Katta Bhanu.
6. Sudagani Suda Devi - **Defendants**
To,
D-6.: Sudagani Suda Devi,
W/o. Suresh, Hindu, aged about 40 years, R/o. C/o. Sri Pragna Diagnostic Center, R.R.Peta, Eluru Town and Mandal, Eluru District, Eluru PCJC.,

పై నెంబరు దావాను వాది ప్రతివాదుల పై పార్టీషన్ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలోని 6వ ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం. 451/2023లో నోటీసులు పంపిననూ 6వ ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం. 451/2023 రులో నోటీసులు అమలుకు శ్రీకోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు **ది. 07-03-2024వ తేదీన ఉదయం 10:30 గం॥లకు** పై కోర్టునందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 07-03-2024

శ్రీ వద్దాని శ్రీరామ చంద్రమూర్తి,
వాది తరపు న్యాయవాది,
కైకలూరు. ఫోన్ నెం. 9440721746.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఏరియా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటరీ, సెక్యూరిటీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శానిటరీ , సెక్యూరిటీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం గురువారం ఏరియా ఆస్పత్రి ఆవరణలో జరిగింది. ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్స్ లో పనిచేస్తున్న శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది వేతనాలు తక్కువగా ఉన్నాయని, వారికి పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ.కి సంబంధించి సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఏజన్సీ బాధ్యత తీసుకుని పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. దానికై ఏఐటీయూసీ పోరాడుతున్న దన్నారు.ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం వివిధ రంగాల సిబ్బంది రాష్ట్రంలో ఉద్యమిస్తున్నారని, ఆయా సమస్యల పరిష్కారం యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని అన్నారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిబ్బందికి కనీసవేతనాలు ఇవ్వాలని, సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని, ఈపిఎఫ్, ఇఎస్.ఐ. సమస్యలు పరిష్కారం చేయాలని సమావేశం కోరింది. ఈ సందర్భంగా ఆస్పత్రి గేటువద్ద తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో కుమారి, తాయారు, వెంకటలక్ష్మీ, సత్తిబాబు, రాంబాబు, సురేష్, తదితరులు మాట్లాడారు.

విద్యా దీవెన విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభించనున్న విద్యా దీవెన కార్యక్రమం విజయవంతానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 29 వ తేదీ శుక్రవారం జిల్లా పర్యటన పురస్కరించుకుని జిల్లా కలెక్టరు కార్యాలయం వశిష్ఠ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టరు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా కలెక్టరు కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కలిపి 20 మందితో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రసంగించే సభాస్థలిలో చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఉదయం 8:30 గంటలకే ప్రదర్శనలు మొదలు పెట్టాలన్నారు. విష్ణుకాలేజీ రోడ్డు కూడలిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సభా వేదిక ప్రాంతంలో, బస్సులలో అల్పాహారం, త్రాగునీటిని ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరం అయిన చోట బయోటాయిలెట్లు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, ఎయస్పి ఎవి సుబ్బరాజు, ఆర్డీవోలు కె. శ్రీనివాసులు రాజు,యం అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పురపాలక సంఘం కమిషనర్లు,పట్టణ పలు కళాశాలల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల్లో సృజనాత్మకత పెంపునకు హేలాపురి బాలోత్సవాలు

కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: హేలాపురి బాలోత్సవాల నిర్వహణ ద్వారా చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హేలాపురి బాలోత్సవం- 4వ పిల్లల సంబరాల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం హేలాపురి బాలోత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చిన్నారులను విద్యతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు చేయడానికి వారిలో వున్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం ద్వారా వారు మెంటల్ గా ఫోన్లకే పరిమితమవుతున్నారని పదోతరగతి వరకు ఫోన్లు ఇవ్వకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లోను భాగస్వామ్యం చేయాలని పిల్లలను అన్నారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరి ప్రశాంతి చేతులమీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ బాలోత్సవంలో జిల్లా కలెక్టర్ వారి చిన్నారులు అక్షిత, రాన్వి, సహస్ర అన్విత, జిల్లా ఎస్పీ వారి చిన్నారులు హదస్సా పాల్గొని ఆయా పోటీల్లో తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హేలాపురి బాలోత్సవ ఆర్గనైజింగ్ సెక్రటరీ జివి నరసింహరావు, డిఇఓ శ్యామ్ సుందర్, డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు, కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి.రమణ డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భీమ వరం బార్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ అధ్వర్యంలో

న్యాయవాదులు గురువారం భీమవరంలో నిరాహారదీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త భూ హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, ప్రజల ఆస్తులపై రెవెన్యూ శాఖకు పెత్తనమేమిటని ప్రశ్నించారు. కొత్త చట్టం ప్రకారం వివాదాస్పద ఆస్తులు న్యాయస్థానాల్లో కాకుండా తహశీల్దార్ కోర్టు, ఆర్డీఓ కోర్టుల్లో తేల్చుకోవడం ఎన్నో సమస్యలకు దారితీస్తుందన్నారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి పాక రమేష్, ఉపాధ్యక్షులు బట్టుమల్లి కృష్ణ, పేపేటి పెద్ది రాజు, కంచిరాజు వెంకట్రావు వెంకట్రావు, శివాజీ రాజు, ప్రకాష్, ప్రసన్న కుమార్, జి.ఉమా రాణి, తోట శ్రీ లక్ష్మి, సప్పా గణేష్, సీపీఐ నాయకులు ఎం.లక్ష్మిపతి, వై.వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

8వ రోజుకు చేరుకున్న న్యాయవాదుల దీక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: భూ హక్కు చట్టం రద్దు చేయాలని కోరుతూ ఏలూరు బార్ అసోసియేషన్ వారు చేస్తున్న ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 ని రద్దు పరచమని చేస్తున్న నిరాహారదీక్షలు 8వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం నిరాహారదీక్ష శిబిరంలో సీనియర్ న్యాయవాదులు ఎస్వీఆర్ గాంధీ, పిఎస్ చందు, పిపి శాస్త్రి, టిఎస్ శర్మ, చోడే శ్రీనివాస్, ఎంఎస్ఎన్ మూర్తి, ఎన్వి రమణ, పి. సత్యనారాయణ, సోముల రాముడు, పి.రత్నా రాజు, నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది. సిపిఐ జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు దీక్షా శిబిరం వద్దకు వచ్చి వారి మద్దతును న్యాయవాదులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎం,ఎం నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ పి. దుర్గాప్రసాద్, ట్రెజరర్ గొర్రెల సతీష్ కుమార్, తిగిరిపల్లి సుబ్బారావు,ఎన్ రాముడు, బార్ కౌన్సిల్ సభ్యులు, బీవీ కృష్ణారెడ్డి, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర -నూజివీడు టౌన్: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏలూరు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యా లయం ముందు గత 17 రోజు లుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని ఆయన సంద ర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల అద్దెలు, టిఏ బిల్లులు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించడంతోపాటు, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై పోరాడుదాం

విశాలాంధ్ర - వేలేరుపాడు : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడదామని సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో గురువారం మండల కార్యదర్శి బాడిస రాము అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అన్ని శాఖల్లో సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని తద్వారా అక్కడి సమస్యలు తెలుస్తా యన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, అకాల వర్షం వలన నష్టపోయిన మండలంలోని రైతులు, చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు అండగా ఉండాల్సిన అవశ్యకత ఉందన్నారు. మొండి వైఖరితో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన ఏ ఒక్కరికి మంచి జరగటం లేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు, పిట్ట వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, సోడే ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, పీర్ల వెంకటేశ్వర్లు, దేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-నరసాపురం: భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు డిమాండ్ చేశారు. నరసాపురం బస్ స్టేషన్ ఎదురుగా న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరాహారదీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ నిరాహార దీక్షలో పాల్గొన్న దానయ్య నాయుడు మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా, భూమి మీద హక్కులు లేకుండా ఈ చట్టం రూపొందించారని, రెవెన్యూ అధికారులకు పూర్తి హక్కులు కల్పించటం, రెవిన్యూ అధికారుల చేసే లోపాలకు కోర్టు కు వెళ్లే అవకాశం లేకుండా చట్టం రూపొందించారని విమర్శించారు. ఈకార్యక్రమంలో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామనాయుడు,నరసాపురం జనసేన ఇన్‌చార్జి బొమ్మిడి నాయకర్, నెక్కంటి సుబ్బారావు, ఆర్ కె బాబ్జీ, పోలిశెట్టి బాబ్జీ,కొప్పినీడి పద్మజ, ఐఎఎల్ నాయకులు నెక్కంటి క్రాంతికుమార్, పురెళ్ల శ్రీనివాస్, పోలిశెట్టి రఘురాం, పుల్లాజి, చోడదాశి శ్రీధర్, గోడి సత్యనారాయణ, నారిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రైతులకు మిల్లర్ల నుంచి ఇబ్బందులు

విశాలాంధ్ర - లింగపాలెం : ధాన్యం రైతులకు మిల్లుల యజమానుల నుంచి ఇబ్బందులు తప్పటంలేదు. ధాన్యం నూకవుతుందని వీటిని తీసుకోవటానికి డబ్బు చెల్లించాలని కొందరు మిల్లర్లు డిమాండు చేస్తున్నారు. దీంతో రైతులు మిల్లుల వద్ద పడిగాపులు పడాల్సి వస్తున్నది. తుపాను ప్రభావం వల్ల 35 శాతం నూక శాతం ఉన్నా మిల్లర్లు కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశాలిచ్చినా దీనిని ఏ మాత్రం ఖాతరు చేయటంలేదు. 22 టన్నుల ధాన్యం ఉన్న ఒక లారీకి రూ. 25 వేల నుంచి రూ. 30 వేలు చెల్లిస్తే దింపుకుంటామని, లేదంటే తీసుకోమని మిల్లర్లు మొండికేస్తున్నారు. చేసేదిలేక కొందరు మిల్లర్లు అడిగింది చెల్లించి ధాన్యాన్ని దింపుతున్నారు. నూక శాతం తక్కువ ఉన్నా డబ్బు డిమాండు చేస్తున్నారు. కొందరు రైతులు డబ్బు చెల్లించలేక కళ్ళాల్లోనే ధాన్యాన్ని ఉంచుతున్నారు. గత ఏడాది కొందరు మిల్లర్లు రైతులను ఇదే విధంగా ఇబ్బంది పెట్టి పెద్ద మొత్తంలో రైతుల నుంచి డబ్బు తీసుకున్నారు. ఈ ఏడాది ప్రకృతి విపత్తు వచ్చినా మిల్లర్లు కనికరం చూపటంలేదని రైతులు వాపోతున్నారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-తణుకు: శాసనమండలి సభ్యులు, పారిశ్రామికవేత్త వంక రవీంద్రనాథ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నగర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మంత్రి కారుమూరి రవీంద్రనాథ్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ చిట్టూరి సుబ్బారావు, తణుకు ఏఎంసి నత్త కృష్ణవేణి, ఎంపీపీ రుద్రరాజు ధనరాజు, జడ్పిటిసి ముళ్ళపూడి అన్నపూర్ణదేవి, తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, తణుకు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూరంపూడి కామేష్, సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనలో బిఎల్ఓలదే ప్రధాన పాత్ర

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: తప్పులులేని శుద్ధమైన ఓటరు జాబితా రూపకల్పనకు బిఎల్ఓలు పకడ్బందీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ బిఎల్ఓలు, సూపర్ వైజర్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బిఎల్ఓల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బిఎల్ఓలు బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. నూరుశాతం దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడమే మనముందున్న లక్ష్యమన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల కమిషన్ తీసుకొనే చర్యలకు బాధ్యులమవుతామన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. తుది ఓటర్ల జాబితా విడుదల తేదిని జనవరి 5కి బదులుగా జనవరి 22న ఓటర్ల తుదిజాబితా ప్రచురణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ యంత్రాల పనితీరుపై డెమో నిర్వహించారు. ఈ సమావేశంలో 65 ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, అదనపు ఈఆర్ఓలు, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఏలూరు తహశీల్దారు బి. సోమశేఖర్, ఏఇఆర్ఓ ఎల్. విద్యాసాగర్, ఎంపిడిఓ ప్రణవి, తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర - కైకలూరు : ల్యాండ్ టైట్లింగ్ జీవోను రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాడెం వీర వెంకట సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక కోర్టు సముదాయాల ఎదురుగా ఏర్పాటు చేసిన నిరసన శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 512 తో పలు ఇబ్బందులు ఏర్పడనున్నాయన్నారు. ఈ జీవో పేదల పాలిట గొడ్డలి పెట్టు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓ అధికారి నిర్ణయంతో భూ హక్కులను బదలాయించడం అశాస్త్రీయమన్నారు. భూ వివాదాలు న్యాయస్థానం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవడం సమంజసం అన్నారు. సీనియర్ న్యాయవాదులు గొర్తి ప్రభాకర్ దీక్షితులు, గురజాడ ఉదయశంకర్, మాడపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రజల పాలిట యమపాశం లాంటిదని అన్నారు. ప్రభుత్వ జీవో కారణంగా పలు అనర్ధాలు మినహా ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎంఎస్ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి. లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, లైబ్రరీ సెక్రెటరీ కె. రమాదేవి, ట్రెజరర్ జయ మంగళ గంగ ఫణీంద్ర లక్ష్మి, న్యాయవాదులు తుమ్మలపల్లి బాలకృష్ణారావు, కారే శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశ్రమాన్ని అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-మండవల్లి: భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన జాతిపిత మహాత్మా గాంధీ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు మండవల్లి గ్రామంలోని శ్రీగాంధీ సేవాశ్రమలకు రహదారి నిర్మాణం చేపట్టడంతో పాటు, ఆశ్రమాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్. భాస్కరరావు దేవాదాయ ధర్మాదాయ కార్యనిర్వహణ అధికారి దివ్యశ్రీ కి విజ్ఞప్తి చేశారు. గురువారం మండవల్లిలో ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా నియమితులై పదవి బాధ్యతలు చేపట్టిన కె.దివ్యశ్రీని గురువారం మండవల్లిలోని శ్రీగాంధీ సేవాశ్రమంలో దివ్యశ్రీని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు స్ఫూర్తిగా అప్పటి స్వాతంత్ర సమరయోధులు, గ్రామ పెద్దల సహకారంతో ఏర్పడిన గాంధీజీ ఆశ్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక మండల శాఖ అధ్యక్షుడు టి. అప్పారావు, కార్యవర్గ సభ్యుడు బండి రంగారావు, అర్జంపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల దీక్షలు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 రద్దు చేయాలని కోరుతూ నూజివీడు బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు గురువారం రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలో గోగులమూడి శ్రీనివాసరెడ్డి, బోగోలు చంద్రశేఖరరావు, గోళ్ళ ప్రసాదరావు, ఎం. క్రాంతి కిరణ్ కుమార్, న్యాయవాద గుమస్తా గొల్లనపల్లి ఫల్గుణి పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రజాసంఘాలు సంఘీభావం తెలిపారు.

55 సంవత్సరాలు పాలించిన ఏకైక పార్టీ కాంగ్రెస్

విశాలాంధ్ర-ఉండి: పిసిసి జాయింట్ సెక్రటరీ, కాంగ్రెస్ ఉండి నియోజక వర్గ ఇన్‌చార్జి వేగేశ్న గోపాల కృష్ణంరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉండి మెయిన్ సెంటర్ లోని కాంగ్రెస్ స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు అంకెం సీతారాం మాట్లాడుతూ 28 డిసెంబర్ 1885 న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందని గుర్తు చేశారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సుమారు 55 సంవత్సరాలు భారతదేశాన్ని పాలించి అభివృద్ధి చేసిన ఘనత భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. అనంతరం భారత జాతీయ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించి వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగ కేశవ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వారాడ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పరాత్పరరావు ఆశయాలను అనుసరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: నగరంలో ఎంతో మంది పేద ప్రజలకు ప్రజా వైద్యశాల ద్వారా ఉచితంగా వైద్యం అందించిన అభ్యుదయవాది డాక్టర్ వేగుంట పరత్పరరావు ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని శాంతి స్నేహ సంఘ జిల్లా నాయకులు కడుపు కన్నయ్య కోరారు. గురు వారం స్థానిక కొత్తపేట గౌరీ దేవి మందిరం వద్ద శాంతి స్నేహ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పరత్పరరావు 5వ వర్ధంతి కడుపు కన్నయ్య అధ్యక్షతన జరిగింది. పరత్పరరావు చిత్రపటానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ రావి గోపాల కృష్ణయ్య పుష్పమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రావిగోపాలకృష్ణయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ పరత్పరావు చేసిన సేవలను కొనియాడారు. వర్ధంతి కార్యక్రమంలో విశ్రాంతి జడ్జి అడబాల లక్ష్మి, సీనియర్ న్యాయవాది వాకాడ రాజారావు, సిరికి మల్లేశ్వరరావు, తదితరులు మాట్లాడారు.

సీఎం జగన్ పర్యటన విజయవంతం చేయాలి

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు

విశాలాంధ్ర భీమవరం:ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించి, విజయ వంతంచేయాలని జిల్లా యంత్రాంగాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు కోరారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం బహిరంగ సభలో పాల్గొని విద్యార్థులకు విద్యా దీవెన నిధులను విడుదల చేయనున్నారు. గురువారం ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభావేదిక ప్రాంతాలను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యు లు గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఎమ్మెల్సీ తలశిల రఘురాం, శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాస రాజు, యంబిసి చైర్మన్ పెంద్ర వీరన్న, డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహా రాజు, జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారా యణ రెడ్డి,ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) , అధికారులు, పురపాలక సంఘం కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో జై కిసాన్-జై భారత్

విశాలాంధ్ర ఏలూరు:స్మార్ట్ లివింగ్ జై కిసాన్ -జై భారత్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక శాంతినగర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది వట్లూరులో గల పంట పొలాలను, రైస్ మిల్లును, సందర్శించి వ్యవసాయం, రైతుల పనితీరు తదితర అంశాలను ఆసక్తిగా పరిశీలించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శివకుమారి తెలిపారు. సేద్యం పట్ల ప్రత్యేక అవగాహన, పాఠ్యాంశాలకు సంబంధించిన అనేక విషయాలను ఆచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం తదితర అంశాలలో విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సభలో జోనల్ అకడమిక్ డీన్ జే. సంజీవ్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి లక్ష్మణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు గల అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం భాదాకరం అన్నారు. కొన్ని ప్రాంతాల్లో దీక్షా శిబిరాలపై దాడులు చేయడం ప్రజా స్వామ్యంలో మంచి విధానం కాదని హితవు పలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రికి 12 ప్రశ్నలు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం అభివృద్ధికి గత ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీల అమలుపై భీమవరం పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు 12 ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా గురువారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో గృహాలను ఉచితంగా ఇస్తానన్న హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. యనమదుర్రు డ్రైన్ ప్రక్షాళన చేస్తానన్నారు, నాలుగు వంతెనలకు అప్రోచ్ రోడ్లు నిర్మిస్తానన్నారు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సురక్షిత త్రాగునీటి సరఫరాకు సేకరించిన భూముల్లో జగనన్న ఇళ్లు కట్టి కలుషితం చేస్తున్నారు దీనికి జవాబివ్వాలని డిమాండ్ చేశారు. యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకు ఇస్తామన్న వాగ్దానం ఏమయ్యిందని, పట్టణంలో ఫ్లై ఓవర్స్ నిర్మిస్తామన్నారు ఏమయ్యాయని కోళ్ల నిలదీశారు. వీరవాసరం ఎంపిపి, జెడ్పీటీసీ స్థానాల్లో వైకాపా ఓటమి కారణంగానే అభివృద్ధికి నోచుకోలేదని ప్రజలు నిగ్గదీస్తున్నారని సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విద్యురోతి రాఘవులు, పంతం సతీష్, గంటా త్రిమూర్తులు, గురుమూర్తి, రబ్బాని, నౌషద్ కోళ్ల సీతారాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు మానవతా సంస్థ సాయం

విశాలాంధ్ర- ఉంగుటూరు: సమాజ సేవతో పాటు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో మానవతా సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి సుబ్బారావు అన్నారు. ఇటీవల అగ్నిప్రమా దంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఉంగుటూరు మండల మానవత సంస్థ ఆధ్వర్యంలో గురువారం పదివేల రూపాయలు అందజేశారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులు ఇర్లపాటి వెంకటలక్ష్మి, బలమూడి శశిరేఖ, కారేం సుబ్బలక్ష్మిలకు అందజేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జిల్లా నాయకుడు సాగిరాజు జానకిరామ రాజు, రీజనల్ చైర్మన్ పుప్పాల గోపి, ఆశాఖ మండల అధ్యక్షులు గంజి రవి కుమార్, పిళ్ళా రామ కృష్ణ, మందా జయలక్ష్మి, కొండెడ్డి సర్వేశ్వరరావు శీతల సత్యనారాయణ అడపా శీను, కోనే వీరవెంకట సత్యనారాయణ, గణేష్ కాలి మంగన్న, తాతారావు పాల్గొన్నారు.

వర్జీనియా పొగాకు తోటలు పరిశీలన

విశాలాంధ్ర - గోపాలపురం : మిగ్ జామ్ తుఫాను వలన నష్టపోయిన వర్జీనియా పొగాకు తోటలను రీజినల్ మేనేజర్ ఎం. ఆదిశేషయ్య, సి టి ఆర్ ఐ శాస్త్రవేత్తలు పరిశీలించారు. గురువారం మండలంలోని పొగాకు బోర్డు ఆధ్వర్యంలో చిన్నాయగూడెం, యాదవోలు, వెదుళ్ళకుంట, వేళ్ళ చింతలగూడెం, కోమటికుంట గ్రామాలలో, వర్జీనియ పొగాకు తోటలను పరిశీలించారు. సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వర్జీనియా పొగాకు రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. మిగ్‌జాం తుఫాన్ వల్ల, వర్జీనియ పొగాకు పంటకు, మానుమచ్చ, నల్ల కాడ, మొక్క ఎండిపోవడం, ఆకు ముడత తెగులు, బొబ్బ తెగులు.వచ్చిన మొక్కలకు రెడ్, మిల్ రెండు మిల్లీ గ్రాములు,10 లీటర్ల నీళ్లలో కలిపి పిసికారి చేయాలన్నారు. ఆకు ముడత, రసం పీల్చు పురుగులకు, కాన్ఫిడర్ 2.5 ఎమ్ఎల్, ఆక్తారా త్రీ ఎంఎల్,, పది లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. అని సూచించారు. వర్జీనీయ పొగాకు పంట ,నష్టపోయిన రైతాంగానికి, తగిన సూచనలు సలహాలు పాటించాలని శాస్త్రజ్ఞులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పి. హేమస్మిత, సి టి ఆర్ ఐ. శాస్త్రవేత్త సుబ్బయ్య, జె. రఘురామదాసు, శ్రీధర్ రెడ్డి, కళ్యాణ్ రామ్, మీన, శ్రీనివాస్, పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం, సంగాయ గుడెం గ్రామంలో నివసిస్తున్న తొర్లపాటి రాజు ఇల్లు దగ్ధం అయింది. విషయం తెలిసిన తక్షణమే జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు స్పందించి గురువారంసాయంత్రానికి ఘటనా స్థలానికి చేరుకొని భాదితులను పరామర్శించి వారికి జనసేన, టీడీపీ రెండు పార్టీల తరఫున ఆర్థిక సహాయంగా రూ. 12,000 నగదు అందించి భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా తన వంతు సాయం చేస్తానన్నారు. వీరితో దేవరపల్లి మండల అధ్యక్షులు కాట్నం గణేష్ యాదవోలు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అనిశెట్టి శ్రీను సంగాయగూడెంసర్పంచ్ కరుటూరి ఉషా రాణి దేవరపల్లి పొగాకు బోర్డ్ రైతు సంఘం అధ్యక్షుల కరుటూరి శ్రీనివాస్చిన చిన్నాయగూడెంగుడెం టీడీపీ వైజ్ ప్రెసిడెంట్ జుజ్జవరపు సూర్యచంద్రం సంగాయగుడెం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గాజుల రవి మరియు పార్టీ శ్రేణులు సోమిసెట్టి శ్రీను, పంపన యేసు, గోతం నాగరాజు, కర్తాక సురేష్, కాటూరి సురేష్, తొర్లపాటి శ్రీను, సొమిసెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేవంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర,తాళ్లపూడి: తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామం లో తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ సాయన సుబ్బారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతితిగా కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా ఆశావాహులు, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి హాజరు అయ్యి కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో కొవ్వూరు మండల ప్రెసిడెంట్ జొన్నకూటి రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గెద్దం సాయిబాబా, కొణిదెల శ్రీనివాస్, కొయ్యే వెంకిటేరావు, బి సి సెల్ నాయకులు సత్యన్నారాయణ, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం:పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు జన్మదిన వేడుక సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయం వశిష్ట వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య,జిల్లా వివిధ శాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి చేత కేకును కట్ చేయించి, పూల పూల బోకేలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియచేశారు.అనంతరం జిల్లా కలెక్టరు ఛాంబర్ నందు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసా పురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్థానిక శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాసరాజు,యంబిసి చైర్మన్ పెంద్ర.వీరన్న,డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహారాజు, పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), నరసాపురం పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, తదితరులు కలిసి పూల బోకెలు అందించి జిల్లా కలెక్టరుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నాగబుజ్జి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర పెంట పాడు : తాడేప ల్లిగూడెం క్రీస్తు సంఘంసువార్తికులు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా సహాయ కార్యదర్శి రొక్కాల నాగ బుజ్జి సేవలు అభినంద`నీయం అని పాలకొల్లు క్రీస్తు సంఘం సువార్తికులు ఎస్ ఎబి నేజర్ అన్నారు. 60 వసంతాల పాలకొల్లు క్రీస్తు సంఘ సువార్త పరిచర్య వేడుక స్థానిక సువార్తికులు ఎస్. ఎబినేజర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.రొక్కాల నాగ బుజ్జి కి జ్ఞాపిక , నూతన వస్త్రాలు అందజేసి ఎస్. ఎబినేజర్ , ఎస్.ఎలెజా వివేక్ సన్మానించారు. సువార్తికులు బ్రదర్ ఎస్. ఏలియాను జ్ఞాపకము చేసుకుంటూ ఎస్ ఏలియా చేసిన సేవలను సువార్తికులు అందరూ కొనియాడారు. క్రీస్తు సంఘములు అభివృద్ధి చెందాలని అందరికీ మంచి జరగాలని రొక్కాల నాగ బుజ్జి, మాట్లాడుతూ నన్ను ఇంత ఘనంగా సన్మానించినందుకు సంతోషం గా ఉందని తెలిపి, విశ్వాసుల కొరకు ప్రార్థన చేశారు.ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ , ఒరిస్సా రాష్ట్రంలో పనిచేస్తున్న 60 మంది క్రీస్తు సంఘము సువార్తికలకు జ్ఞాపికాలు , నూతన వస్త్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. వేల సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారతకు పెద్దపీట

విశాలాంధ్ర - కలిదిండి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక సాధికారతకు పెద్దపీట వెసున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ అన్నారు. గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ బీసీలకు అధిక ప్రాధాన్యత వైసీపీ ఇస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. తొలుత మార్కెట్ యార్డ్ సెక్రటరీ వరలక్ష్మి చైర్మన్, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ గంట సంధ్య, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచి మసిముకుల మారుతీ ప్రసన్న, ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు ఎంపీటీసీలు రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి. రామ దుర్గాప్రసాద్, అడవి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని. రమేష్, సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో, మండల పరిషత్ బడ్జెట్ సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్ మరియు 2024-25 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను ఎంపీడీఓ నాతి బుజ్జి సభకు వివరించారు. ఈ సందర్భంగా 13,44,820 రూపాయల ఆదాయం అంచనా కాగా 13,10,290 రూపాయల వ్యయంతో 34,530 రూపాయల మిగులు బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ బోనం సాయిబాబా, ఉపాధ్యక్షుడు పెన్మెత్స బంగార్రాజు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

నమ్మక ద్రోహి సీఎం జగన్

టీడీపీ ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్ర రాజకీయాల్లో నమ్మకద్రోహానికి మారుపేరు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తన స్వప్రయోజన, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడం ఆయన నైజమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నల్లమిల్లి మాట్లాడుతూ విశ్వసనీయత అని పదేపదే ఉచ్చరించే జగన్మోహన్ రెడ్డికి 57 నెలల పాలనలో విశ్వసనీయత ఎక్కడా లేదనేది ప్రజలకు స్పష్టంగా తెలిసిందని చెప్పారు. వాలంటీర్లు, అంగన్వాడీలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు నేడు వచ్చాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ అత్యధిక స్థానాల్లో డిపాజిట్లు కోల్పోబోతుందని, 165 స్థానాల్లో టిడిపి జనసేన కూటమి విజయం సాధించబోతుందని రామకృష్ణారెడ్డి జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసరెడ్డి, ఒంటిమి సూర్య ప్రకాష్, బాబురావు తదితరులు ఉన్నారు.

నమ్మినవారిని మోసం చేసిన సీఎం జగన్: జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్రంలో అన్ని వర్గాలను నిర్వీర్యం చేసిన ముఖ్య మంత్రి జగన్ రెడ్డి అని, నమ్మిన వారిని వాడుకుని వదిలి వేయడం జగన్ నైజం అని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆరోపించారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన స్వార్థం కోసం తన అధికారం కోసం తన చెల్లిని, తల్లిని వాడుకుని వదిలేసిన వ్యక్తి జగన్ అన్నారు. జైల్లో ఉన్నప్పుడు పార్టీని బ్రతికించి, చెల్లి పాదయాత్ర తల్లి ప్రజల్లో తిరిగి అధికారం కట్ట బెట్టారన్నారు. వారినే వదిలేశారని అదే నిదర్శనమన్నారు. రైతులను, బీసీలను, అంగన్వాడి వర్కర్లను, ఆశా వర్కర్లను, టీచర్లను, మోసం చేయడమే కాకుండా తను గొప్పగా చెప్పుకునే వాలంటీర్లను కూడా మోసం చేశారన్నారు. ఇటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని, అందుకే రేపు రాబోయే రోజుల్లో ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని తిరస్కరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబును, పోరాట యోధుడు పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వ దించి టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించు కోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొత్త కొండబాబు, ఉన్నారు.

ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : అంగ న్వాడి వర్కర్స్, హెల్పర్స్ పట్ల ప్ర భుత్వం కనీస వేతనం ఇవ్వ కుండా మొండి వైఖరి వహిస్తుందని అంగన్వాడి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం అంగన్వాడి వర్కర్స్ చేపడుతున్న సమ్మె 17వ రోజు చేరుకోవడంతో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అలాగే సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉత్తరాల ద్వారా వారి నిరసనలు వ్యక్తం చేశారు. వెట్ట చాకిరీ చేయించుకుని కనీస వేతనాలు అందడంలో ప్రభుత్వ విఫలమైందని వారన్నారు అనంతరం తాసిల్దార్ ప్రసాద్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ నిరసనలో మండల సిఐటియు కార్యదర్శి కేవివి సత్యనారాయణ, అధ్యక్షులు కే నాగేశ్వరరావు, అంగన్వాడీల మండల కన్వీనర్ వి రామలక్ష్మి సెక్టర్ లీడర్లు ఓ సత్యవతి, జి బేబీ రాణి, డి అన్నపూర్ణ, ఐ హేమలత, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిహెచ్ సాంబశివకుమార్, సిహెచ్ పద్మాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

(కెకెడి 28 -12- 2023, కెకెడి పిహెచ్ 5 :

నేడు వైసిపి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - జగ్గంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజర కావాలని ఆ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ కోరారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట నియోజకవర్గ పార్టీలో గందరగోళ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో నియోజకవర్గానికి ఇంచార్జిగా ఎవరూ వచ్చిన పార్టీ కోసమే పని చేస్తాం అనే వారితో రఘురామ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. జగ్గంపేట సాయి బాలాజీ ఫంక్షన్ హాలులో శు క్రవారం మధ్యాహ్నం నిర్వహించే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, పార్టీని అభిమానించే వారు హాజరుకావాలని ఆయన కోరారు.

రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం : కాగిత

విశాలాంధ్ర - బంటుమిల్లి : మన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవలసిన తరుణం ఆసన్నమైనదని, ప్రతి ఒక్కరి ఆయుధమైన ఓటుతో జగన్ రెడ్డి పాలనకు స్వస్తి పలుకుదామంటూ పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. బంటుమిల్లి మండలం నాగాన్నాచెరువు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం ఇంటింటికి వెళ్లి రాబోయే రోజుల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేయబోయే వాగ్దానాలను వివరించి బాండ్లు పంపిణీ చేయడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు, చోరంపూడి సర్పంచ్ రేవు గోపాలకృష్ణ, నాగన్న చెరువు గ్రామస్తులు నడ సుబ్బారావు, బాలాజీ, గుబ్బల వెంకటేశ్వరరావు, టీడీపీ యూత్ నాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

బ్లేడు దొరికింది కత్తి చేజారింది

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : విచిత్రమైన పేర్లతో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో ఐరన్ దొంగతనం చేస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో బుధవారం ఒకరు దొరకగా మరొ కడు జారుకున్నాడు. వివరాల్లోకి వెళితే ఆసుపత్రి ప్రమాణంలో కొంత కాలంగా ఇనుము, ఇనుప సామాన్లు మాయం కావడంతో నిఘా పెట్టడంతో, దొంగతనానికి అవకాశం లేక ఎయిర్ కండిషనర్‌కు ఉన్న కాపర్ వైర్ దొంగతనం జరగడం విధితమే. సెక్యూరిటీ సిబ్బందిలో ఒకరు మఫ్టీలో పేషంట్‌లా తిరుగుతూ పర్యవేక్షించడం ఆ వ్యక్తిని గుర్తించని దొంగలు ఈరోజు ఆసుపత్రి వెనక పైపులు కోస్తుండగా పోలీసుల సహకారంతో వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే ఒక వ్యక్తి దొరికాడు. మరొక వ్యక్తి పారిపోయాడు. విచిత్రం ఏమిటంటే దొరికిన వ్యక్తి పేరు బ్లేడు పారి పోయిన వ్యక్తి పేరు కత్తి. ఈ ఇరువురు బందరు చుట్టుపక్కల ఇనుము దొంగతనం చేసి ఆ డబ్బుతో గంజాయి సేవిస్తారని ఆ క్రమంలో ఇతను విచక్షణ కోల్పోయి బ్లేడుతో తన శరీరాన్ని తానే కోసుకుంటాడని తేలింది. బ్లేడును మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నామని, పారిపోయిన కత్తిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.

అంగన్వాడీ వర్కర్లకు బాసటగా ఉంటా

వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడ్లవల్లేరు: రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల కోసం అలుపెరగకుండా ధర్నా నిర్వహిస్తుండగా గుడ్లవల్లేరు మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు వెనిగండ్ల రాము మద్దతు తెలిపారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకుని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు పరిచాలని కోరారు. అలాగే జీతాలు లేక ఇబ్బంది పడుతున్న మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన వెనిగండ్ల రాము సొంత తోబుట్టువులా నూతన సంవత్సర కానుకగా నూతన వస్త్రాలను గుడ్లవల్లేరు మండల టీడీపీ ఇంచార్జి కొసరాజు బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకులచే ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు అందించారు. అలాగే భవిష్యత్తులో అంగన్వాడీ కార్య కర్తలకు ఇలాగే బాసట నిలుస్తామని రాము తెలిపారు. దాంతో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలందరూ వెనిగండ్ల రాము తమపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.

దయచూపమంటూ సీఎంకు వేడుకోలు

విశాలాంధ్ర - బంటుమిల్లి : దయచూపవయ్య జగనయ్య అంటు అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి పోష్టు కార్డులు పంపుతూ నిరసన చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 17వ రోజు సమ్మెలో భాగంగా ముఖ్య మంత్రికి పోస్ట్ కార్డుల ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు గౌరవనీయుల ముఖ్యమంత్రికి అంటు సమస్యలు, డిమాండ్స్‌తో కూడిన పోస్ట్ కార్డులు పోస్ట్ చేయడం జరిగింది. ప్రజాసంఘాల నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్ట్ కార్డులు ఉద్యమనేది ఈనాటిది కాదని, స్వతంత్ర పోరాటం నుంచి ఈ కార్యక్రమం ఉందని, మా దేశం మాకు కావాలని మాకు స్వతంత్రం ప్రకటించాలని కోరుతూ బ్రిటిష్ రాణీ కి టెలిగ్రాఫర్ పంపించిన సందర్భం కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ పెడన బంటుమిల్లి కుర్తి వెన్ను మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు గురువారం ఉదయం వంతెన సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. దేశ రూపు రేఖలు తీర్చి దిద్ది ప్రతి భారతీయుడి గుండెల్లో నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, నరహరిశెట్టి శ్రీమన్నారాయణ ఉన్నారు.

విద్యావికాస్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల ఇండోనేషియల్ నిర్వహించిన బాలిపెక్ట్ 2023 నేషనల్ అండ్ ఇంటర్నేనషనల్ ఫ్రెండ్‌షిప్ స్టాంపు ఎగ్జిబిషన్‌లో విద్యావికాస్ విద్యార్థులు ప్రదర్శిం చిన పోస్టల్ అడ్మినిస్ట్రేషన్ స్టాంప్స్ సేకరణకు ఇంటర్నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం విద్యావికాష్ విద్యార్థుల ప్రతిభ అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివారావును అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి దేవ నరసింహరావు, పాఠశాల డైరెక్టర్ ముప్పాల సుబ్బారావులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టాంప్ ఎగ్జిబిషన్‌లో ఇండియాలో 9 అవార్డులు రావడడం జరిగిందన్నారు. అందులో విద్యావికాస్ సిల్వర్ మెడల్ సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - గుడివాడ : టిడిపి రాష్ట్ర అధిష్టానం అదేశాల మేరకు గురువారం గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పట ్టణం 11వార్డులో బూత్ నంబర్ 78,79,80లో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్‌చౌదరి, నాయకులు సయ్యద్ జబీన్, యూనిట్ ఇంచార్జి కరిములాకల, చంద్రం, సుజాత, మోబిన్, మల్లిక, పాల్గొన్నారు.

'పోస్ట్ కార్డుల ఉద్యమం'

విశాలాంధ్ర - కూచిపూడి : ఈనెల 12 నుంచి మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి చేస్తున్న నిరంతర నిరవధిక సమ్మె, రిలే నిరాహార దీక్ష కార్య క్రమంలో భాగంగా 17వ రోజైన గురువారం ఒక అడుగు ముందుకేసి పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. అంగన్వాడి సిబ్బంది ప్రదర్శనగా తరలి వెళ్లి పోస్ట్ ఆఫీస్ లో సీఎం రాసిన కార్డులను వేశారు.

ప్రాజెక్టు పరిధిలోని మొవ్వఘంటసాల ,చల్లపల్లి మండలాల్లో గల అంగన్వాడి సిబ్బంది ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అమలుపరచి ఆదుకోవాలని ముఖ్యమంత్రికి తమ లేఖల ద్వారా వేడుకొన్నారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.